క్లుప్తంగా

మైనార్టీలకు రుణాలు మంజూరు చేయాలి

లక్ష్మీపురం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీలకు రుణాలు మంజూరు చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి కోరారు. గుంటూరు ఏటీ అగ్రహారంలోని సమితి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలల క్రితం ఆర్భాటంగా మైనార్టీలు సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు పెట్టుకోమని ప్రకటనలు చేసిందన్నారు. రుణాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది మైనార్టీలు దరఖాస్తు చేసుకుంటే ఇంత వరకు ఎటువంటి పురోగతి లేకపోవడం విచారకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం బడ్జెట్‌లో భారీ ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని కానీ వాటిని విడుదల చేసి ఖర్చు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం ప్రభుత్వం వెంటనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేసి పేద ముస్లింలకు రుణాలను సత్వరమే అందజేయాలని కోరారు.


30న వైజాగ్‌లో మహిళల నిరాహార దీక్ష

నెహ్రూనగర్: ఓబీసీ మహిళలకు సబ్ కోటా నిస్తూ, మహిళ రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసిన తరువాతే అమలు జరిపాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 30న వైజాగ్‌లో మహిళల నిరాహార దీక్ష జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం చుట్టుగుంటలోని సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జనగణనలో కులగణన చేపట్టి, ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన తరువాతే మహిళ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలి

నెహ్రూ నగర్: నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా, మురుగుపారుదలకు అడ్డుగా ఉండే రోడ్లు, ఫుట్‌పాత్, డ్రెయిన్లపై ఆక్రమణలను అనుమతించే అవకాశం లేదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలో శంకర్ విలాస్ వంతెన పనుల వలన ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, కొందరు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ సమస్య సష్టించడం సరికాదన్నారు. ఇప్పటికే నగరంలో ప్రధాన రోడ్ల వెంబడి ఆక్రమణలను తొలగించడం జరిగిందని వివరించారు. కంకరగుంట ఆర్‌యూబీ నుంచి హిందూ కాలేజీ జంక్షన్ వరకు ట్రాఫిక్, వీఐపీల రాక పోకల నేపథ్యంలో ప్రధానంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, జిల్లా కోర్టు వంటి ప్రాంతాల్లో ఫుట్ పాత్‌లపై వ్యాపారాలకు అనుమతి లేదన్నారు. ఆయా ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకునే వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించడం జరిగిందని వివరించారు. వారిలో ఒక్కరు మాత్రం జిల్లా కోర్టు గేటు ఎదురుగా పెట్టుకుంటామని భీష్మించుకొనడం వలన, ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా తొలగించామని, సదరు ప్రాంతాల్లో ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు



గుంటూరు మెడికల్: రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండ్యన్, హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ ఆదేశాల మేరకు మంగళవారం గుంటూరు నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో జిల్లా వైద్య అధికారులు తనిఖీలు చేశారు. గుంటూరు కొత్తపేటలోని సురక్ష హాస్పిటల్, రామచంద్ర పిల్లల హాస్పిటల్, తులసి హాస్పిటల్‌లను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్అమర్తలూరి శ్రావణ్‌బాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుణశ్రీ తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలియజేసే బోర్డులు ఉన్నాయా లేవా, ఆస్పత్రులకు అనుమతులు ఉన్నాయా, ఆసుపత్రుల్లో ఉన్న పరికరాలు, రికార్డులు పరిశీలించారు. ముఖ్యంగా రోగులకు ఫీజుల వివరాలు తెలియజేసే బోర్డులు, రోగులు వెయిటింగ్ చేసే ప్రదేశాల్లో లేవని గుర్తించారు. తప్పనిసరిగా రోగుల కనిపించేలా ఫీజుల వివరాలు తెలిసే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అన్ని రికార్డులు మెయింటెన్ చేయని ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వైద్య అధికారులు తెలిపారు.

జై జై గణేశా.. జైకొట్టు గణేశా..

- నగరంలో వినాయక చవితి సందడి
- కళకళలాడుతున్న ప్రధాన రహదారులు









నగరంపాలెం: కార్పొరేషన్ పరిధిలో వినాయక చవితి సందడి నెలకొంది. గణనాథుడ్ని పూజించేందుకు అవసరమైన పూజా సామగ్రిని కొనుగోలు చేశారు. మంగళవారం ఉదయం నుంచే బ్రాడీపేట, అరండల్‌పేట, లక్ష్మీపురం, పట్టాభిపురం, గుజ్జన గుండ్ల, ఎస్‌వీఎన్‌కాలనీ, పాతగుంటూరు, ఆర్టీసీ కాలనీ, మార్కెట్ కూడలి, అమరావతిరోడ్ తదితర ప్రాంతాలు రద్దీని తలపించాయి. సాయంత్రానికి బజార్లు కళకళలాడాయి. దీనికితోడు వీధుల్లో వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించేందుకు కమిటీ సభ్యులు బారులు తీరారు. చిన్నపాటి ప్రతిమలు సుమారు రూ.2 వేల నుంచి మొదలైతే రూ.10 వేల లోపు వరకు అందుబాటులో ఉన్నాయి. ఐదారు వేళల్లో ప్రతిమలను కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపారు. ఇక మట్టి గణపతులను కొనుగోలు చేసేందుకు నగర వాసులు పోటీపడ్డారు. గుంటూరు నగరానికి అనుకుని ఉన్న గ్రామాల నుంచి పత్రులు, అరట, గొడుగులు ఇతరత్రా సామగ్రిని విక్రయించేందుకు పెద్ద ఎత్తున నగర వీధుల్లో కొలువుదీరారు. చిరు వ్యాపారులు చిన్న వినాయక ప్రతిమలతోపాటు పత్రులు, పూలు, అరటి బోదెలు విక్రయించేందుకు సిద్ధమయ్యారు. దీంతో నగర ప్రధాన కూడళ్లు వినాయక చవితి పండుగతో సందడి వాతావరణం నెలకొంది. సాయంత్రం వేళ చినుకులు పడ్డాయి.

మట్టి ప్రతిమలనే పూజిద్దాం !

- బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అంబటి మురళీకృష్ణ
- బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు వేల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న అంబటి మురళీకృష్ణ



మట్టి గణపతితో యువతి

కొరిటిపాడు(గుంటూరు): పర్యావరణాన్ని కాంక్షిస్తూ బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టాభిపురంలోని గ్రీన్ గేస్ ప్రాజెక్టు ఆవరణలో నాలుగు వేల మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వినాయక చవితిని ప్రజలందరూ కలిసి జరుపుకునే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది మాదిరి ఈసారి కూడా ప్రజల నుంచి విశేష స్పందన ఉందని తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేస్తూ తమ వంతుగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలను ఇక ముందు కూడా పెద్ద ఎత్తున కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సిద్ధినేని శ్రీనివాస రావు, సమీర్ నందన్, జి.సుబ్బారావు, ప్రాజెక్టు మేనేజర్ దురై, సుష్మ స్వరాజ్, నూకల చంద్రశేఖర్, సంధ్యాదేవి, జ్యోతి, కార్యాలయం సిబ్బంది, ఇంజినీర్లు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం

డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి



విగ్రహాలు పంపిణీ చేస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి

గుంటూరు మెడికల్: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో చేసిన గణనాథులను పూజించాలని గుంటూరు డీఎంహెచ్ఓ కొర్రా విజయలక్ష్మి కోరారు. గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీపురంలోని కార్యాలయంలో మట్టి గణనాథుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విఘ్నాలు రాకుండా కొలిచే గణపతిని విఘ్నతతో పూజిస్తే విఘ్నాలు తొలుగుతాయని చెప్పారు. అసోసియేషన్ వారు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా ఆరోగ్య రక్షణలో భాగంగా తమవంతు భాగంగా మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆనం నందగోపాల్, డాక్టర్ ఆనం నర్మదా సాయిలక్ష్మి, అసోసియేషన్ జిల్లా సెక్రటరీ టి.శ్రీహరి, నగర అధ్యక్షుడు ఎం.వెంకటలక్ష్మణ్, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి ఎస్.వి. రమణ, పాల్గొన్నారు.

గుంటూరు మెడికల్: పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొరిటెపాడు, పిఎస్‌నగర్‌లలో 300 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఫౌండేషన్ నిర్వాహకుడు ఈదా పవన్ కోరారు. కార్యక్రమంలో మణికంఠ, పి.వసంత్, పవన్, భవ్య, కల్పన, వెంకటగోపి, సురేష్, నాగుల్ మీరావలి, వంశీ, రియాజ్ పాల్గొన్నారు.

28న విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ



మాట్లాడుతున్న నాయకులు

లక్ష్మీపురం: విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ ఈనెల 28న గుంటూరు లాడ్జి సెంటర్‌లో నిర్వహించనున్నట్లు వామపక్షాల నాయకులు తెలిపారు. బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్, సీపీఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమంలో ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో ప్రభుత్వం జరిపిన దమనకాండకు విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి అమరులు అయినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ అదనపు చార్జీల భారాన్ని కొనసాగిస్తూ, భారాలు పెంచే స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికార కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలను ఆమోదిస్తూ ప్రజలపై భారాల మోపేందుకు ఆమోదం తెలపటం దుర్మార్గమని అన్నారు. మహోద్యమం కారణంగా 15 ఏళ్ల పాటు తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంపునకు ప్రయత్నించలేదని చెప్పారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు ఈనెల 28న ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్, ఎం సీపీఐ(యు)నాయకులు నరసింహారావు, కోటయ్య, నాగలక్ష్మి , సీపీఐ నగర కమిటీ సభ్యులు విరిగినేని వెంకటేశ్వర్లు, మొహమ్మద్ జైద్ పాల్గొన్నారు.

31 నుంచి తాగునీటి సరఫరాలో అంతరాయం

నెహ్రూ నగర్: పైప్‌లైన్ల ఇంటర్ కనెక్షన్ పనుల దృష్ట్యా ఈనెల 31వ తేదీ సాయంత్రం నుంచి సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం వరకు తాగునీటి సరఫరా అంతరాయం ఉంటుందని కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూనగర్ రిజర్వాయర్ నుంచి హెచ్ఎల్ఆర్ రిజర్వాయర్ తాగునీటి సరఫరా చేసే 900 ఎంఎం డయా పైప్ లైన్‌కు నెహ్రూ నగర్ పంప్ హౌస్, సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఇంటర్ కనెక్షన్ చేయాడానికి ఇంజినీరింగ్ అధికారులు కార్యచరణ సిద్ధం చేశారని వివరించారు. పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల కోసం తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్‌లోని ఫిల్టరేషన్ పాయింట్ నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. 2వ తేదీ సాయంత్రం నుంచి పాక్షికంగా 3వ తేదీ ఉదయం నుంచి యథావిధిగా సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. నగరంలోని హెచ్‌ఎల్ఆర్, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల, ఏటీ అగ్రహారం, ఏఎంసీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కోర్టు కాంపౌండ్, కేవీపీ కాలనీ, వికాస్ నగర్, శ్యామల నగర్, హనుమయ్య నగర్, నెహ్రూ నగర్, రాజీవ్ గాంధీ నగర్, బొంగరాలబీడు, వసంతరాయపురం, శారదా కాలనీ, రెడ్డిపాలెం, గోరంట్ల, నగరాలూ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కలుపు నివారణ మందు సీజ్



కొరిటెపాడు(గుంటూరు): ఏటుకూరు రోడ్‌లోని అమ్మ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన రూ.1,99,500 విలువ చేసే 50 లీటర్ల కలుపు మందును మంగళవారం అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీడీఏ లక్ష్మణ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా, సక్రమంగా బిల్లులు లేకుండా ట్రాన్స్ పోర్టు కార్యాలయాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నిల్వ ఉన్నా, ట్రాన్స్‌పోర్టు చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తన విక్రయ దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీకే విక్రయించాలని సూచించారు. అనుమతులు లేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఏడీఏ వెంకట్రావు, ఏఓ సుజాత పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనృసింహ కవచం అత్యంత పవిత్రం



నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణవేదికపై మంగళవారం శ్రీలక్ష్మీ నృసింహ కవచంపై ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. తొలుత ఆలయ పాలకవర్గం జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. సుందర సత్సంగ్ సభ్యులు కేవీ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీలక్ష్మీనృసింహ కవచం దుష్టశక్తులు, దుష్ట కన్నులు, ఇతర ఆటంకాల నుంచి రక్షణ పొందేందుకు పఠించే ఒక శక్తివంతమైన స్తోత్రమని అన్నారు.

మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శం

గుంటూరు వెస్ట్: మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శమని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు తెలిపారు. మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక అమరావతిలోని సేవాసదన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో సేవా సదన్ అధ్యక్షులు మిరియాల గోపీనాథ్ కుమార్‌లు నివాళులర్పించారు.

మదర్ థెరిస్సా స్ఫూర్తితో..

గుంటూరు ఎడ్యుకేషన్: మదర్ థెరిస్సా స్ఫూర్తితో విద్యార్థులు సామాజిక సేవ చేయాలని మలినేని గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్లు పేర్కొన్నారు. మంగళవారం ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో సెయింట్ మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ సెన్టెన్నియల్ ఆధ్వర్యంలో 8,9 తరగతుల విద్యార్థులతో స్టూడెంట్ క్లబ్ ఏర్పాటు చేశారు. ముందుగా మదర్ థెరీస్సా చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆత్కూరి వీర రాఘవ, కార్యదర్శి సంతోష్ కుమార్, ఏడుకొండలు, వాసు, మహేంద్రరెడ్డి, పాఠశాల డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, హెచ్ఎం రాంబాబు పాల్గొన్నారు.

‘మా ఉపాధికి గండి కొడుతున్నారు...’

టీడీపీ మహిళ కార్యకర్త ఆరోపణ



కలెక్టరేట్ ఎదుట కమిషనర్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఉద్దేశపూర్వకంగా మా ఉపాధికి గండి కొడుతున్నారని తెనాలి సుల్తానాబాద్‌కు చెందిన టీడీపీ మహిళ కార్యకర్త గంజి దేవి ఆరోపించారు. మంగళవారం కమిషనర్ తీరుకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంపాలెం పోలీస్ పరేడ్ గ్రౌండ్ బయట ఫుట్ పాత్‌పై గత 15 ఏళ్ల నుంచి తినుబండారాలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేస్తున్నా గత మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రస్తుత కమిషనర్ మాపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వాపోయారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది అని చెప్పి అక్కడ నుంచి వ్యాపారాన్ని తొలగించారన్నారు. దీంతో కోర్టు ఆవరణ బయట ఏర్పాటు చేసుకున్నామని, కానీ అక్కడ కూడా వద్దని హెచ్చరించారని ఆరోపించారు. దీంతో సమస్యను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవిని కలిసి మా సమస్యను వివరించగా వారు కూడా సానుకూలంగా స్పందించి అక్కడే వ్యాపారం చేసుకోమని అనుమతి ఇచ్చారని చెప్పారు.

ఈనెల 24న కమిషనర్ నేరుగా మేము వ్యాపారం చేసుకునే చోటికి వచ్చి ఎవరు చెప్పినా ఇక్కడ వ్యాపారాన్ని ఏర్పాటు చేయడాని ఒప్పుకోనని స్పష్టం చేసి అక్కడ ఉన్నటువంటి తినుబండారాలను ట్రాక్టర్‌లో వేసి, తీసుకొని వెళ్ళిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన దుకాణాలను ఏమీ చేయకుండా కేవలం మమ్మల్ని మాత్రమే వేధిస్తున్నారన్నారని ఆరోపించారు. మా కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నారని, దీనిపైనే ఆధారపడి బతుకుతున్నామని కలెక్టర్ స్పందించి మాకు తగు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్



గుంటూరు రూరల్: చిన్న అలవాటుగా మొదలై, ప్రమాదకర వ్యసనంగా మారి, ఆరోగ్యాన్ని హరించే డ్రగ్స్ వాడకానికి యువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు గ్రామంలోగల కిట్స్ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ హాజరయ్యారు. యువతను చెడు మార్గం పట్టిస్తున్న మత్తు పదార్థాల వినియోగం రోజురోజుకూ పెరుగుతుందన్నారు. వాటిని తీసుకున్న యువత జీవితాలను నాశనం చేసుకుంటుందని చెప్పారు. వీటి నుంచి యువతను దూరం చేసేందుకు ఇంజినీరింగ్ సహా అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయన్నారు. స్కామర్ల బారిన పడకుండా ఉండాలంటే.. స్పందించే ముందు సమాచారాన్ని ధృవీకరించుకోవాలని చెప్పారు. స్కామర్లపై ఫిర్యాదు చేసేందుకు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ (1800–11–4000), సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కుగానీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సౌత్ డివిజన్ డీఎస్పీ జి భానోదయ, కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి బాబు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె హరిబాబు, ప్రత్తిపాడు సీఐ నాగేశ్వరరావు, వట్టిచెరుకూరు సీఐ రామ్‌నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం



లక్ష్మీపురం: బాలుడి అదృశ్యంపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం కొండల రాయుని పాలెం గ్రామానికి చెందిన కాకాని తులసీరామ్ గుంటూరులోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇన్నర్ రింగ్ రోడ్డు చిల్లిస్ రెస్టారెంట్ వద్ద ఉన్న హాస్టల్‌లో ఉంటున్నాడు. అయితే ఈనెల 25వ తేదీన హాస్టల్ నుంచి అరండల్‌పేట 1వ లైన్‌కు ఆటో ఎక్కిన తులసీరామ్ తిరిగి హాస్టల్‌కు రాలేదు. దీంతో సమాచారం తెలుసుకున్న తులసీరామ్ కుటుంబ సభ్యులు గుంటూరు చేరుకుని చుట్టు పక్కల ప్రాంతాలలో, బంధుమిత్రుల నివాసాల వద్ద ఎంత వెతుకలాడిన ఎలాంటి ఆచూకి తెలియలేదు. తులసీరామ్ తండ్రి కాకాని శ్రీనివాసరావు అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకి తెలిసిన వారు అరండల్‌పేట పోలీస్ స్టేషన్ 0863–2231955, సీఐ ఆరోగ్య రాజు 8688831332 నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

వినాయకచవితి శుభాకాంక్షలు
మోహానార్జున్ హాస్పిటల్
రైలుపేట, డా॥హనుమంతరావు హాస్పిటల్ దగ్గర
బంగారమ్మ తల్లి గుడి ప్రక్కన, గుంటూరు 0863-2227249
గుండెకు స్టంట్ వేయుట మరియు బైపాస్ సర్జరీ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చేయబడును.
ప్రొఫెసర్ డా॥ నీలం జి. మోహానార్జున్
M.D. (జనరల్), D.M. (కార్డియాలజీ)
D.T.C.D. (చెస్ట్ & టి.బి.) F.C.C.P.,
FICC Dip. in Diabetology (A.U. Chennai)
Ex. Civil Surgeon, HOD & Chief Cardiologist, GGH, KMC, Guntur
కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ : లలితా హాస్పిటల్,గుంటూరు
సంప్రదించువేళలు : సా॥6 గం॥ నుండి రా॥9గం॥ వరకు
డా॥ నీలం జి. మోహానార్జున్

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గుంటూరు జిల్లా ప్రజలకు
వినాయకచవితి శుభాకాంక్షలు
తులసి సర్జికల్స్
A. Sanjeev Kumar Managing Director
SURGICALS & PHYSIOTHERAPY EQUIPMENT SUPPLIERS
Opp. Rangarao Hospitals, Kothapet, GUNTUR
98664 88474, 92464 85474

వినాయకచవితి శుభాకాంక్షలు...
కె. సుబ్బారావు B.Sc., P.T. ఫిజియోథెరపిస్టు
ఫిజియోథెరపి & పెయిన్ క్లినిక్
4వలైను, సాంబశివపేట, ఉమెన్స్ కాలేజీ ఎదురు
ఫోన్ : 0863-2356582, 9848445412
మెంటామూవ్ మరియు మ్యాట్రిక్స్ - రిథమప్ - థెరపీ (జర్మనీ)
పక్షవాతం మరియు నొప్పులకు మెడ నొప్పి, కాలుజాలు, కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు, భుజము నొప్పులు, పోలియో, మూతివంకర, మెదడువాపు, స్ట్రెయిన్స్ పక్షవాతము మొదలగు వాటికి కరెంటు చికిత్స (ఫిజియోథెరపి) చేయబడును

HOTEL RSD REGENCY
49-3-91, Ward No-12, Beside Sonovision, Near Jinna Tower, Guntur
91821 87233, 82979 41999
Rs. 9999*/- ఫంక్షన్ హాల్
Rs. 599*/- ఏసీ రూమ్
*Terms & Conditions apply

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(గుంటూరు ఈస్ట్)
90109 57733
Office mail : sakshigntadvt@gmail.com